క్లుప్తంగా

రూ.3 లక్షలతో ప్రసాదం తయారీ గది



నిర్మాణం పూర్తయిన ప్రసాదం తయారీ గది

పాతపట్నం: మండల కేంద్రంలోని నీలమణి దుర్గ ఆలయంలో సారవకోట గ్రామానికి చెందిన పోతుమహంతి ఈశ్వరసత్యానారయణ రూ.3 లక్షలతో అమ్మవారి ప్రసాదం తయారీ గదిని నిర్మాణం చేట్టారు. ఈ విషయాన్ని ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు ఆదివారం తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ప్రసాదం అందించేందుకు ఈ గది ఉపయోగపడుతుందన్నారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలని కోరారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి



మాట్లాడుతున్న ఈఓ చిన్నారావు

నరసన్నపేట: అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతోనే పంచాయతీ అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని నరసన్నపేట పంచాయతీ ఈఓ సవర చిన్నారావు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్ను, నీటి పన్ను సక్రమంగా చెల్లించాలని కోరారు. నూతన ఇళ్ల నిర్మాణం చేస్తే విధిగా ప్లాన్ అప్రూవల్ చేయించాలన్నారు. దీని ద్వారా పంచాయతీకి ఆదాయం వస్తుందన్నారు. పంచాయతీలో వివిధ శాఖల పనితీరును సిబ్బంది వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు. వివిధ శాఖల ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సోమేశ్వరరావు

హిరమండలం: మండల కేంద్రంలోని న్యూబ్యారేజీ సెంటర్‌లో మండల శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని స్థానిక వ్యాపారవేత్త కోట్ని సోమేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పాదాచారులకు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. శిష్టకరణ సంఘ సభ్యులు ఆర్.గోవింద పట్నాయక్, బి.శ్రీనివాసరావు, ఎ.సురేష్, యు.రాజేష్, బి.జగన్, బి.రామశంకర్, బెహరా సుధాకర్, ఎస్.నగేష్, కిరణ్, దుర్గాప్రసాద్, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం



అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభిస్తున్న సీఐ ప్రసాదరావు

నరసన్నపేట: అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నరసన్నపేట సీఐ బి.ప్రసాదరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలను ఆదివారం స్థానిక అగ్నిమాపక కేంద్రం వద్ద ప్రారంభించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చన్నారు. అగ్నిమాపక అమర వీరులకు నివాళులర్పించారు. అగ్నిమాపక అధికారి ఎస్.వరహాలు తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయండి



పోలీసులకు సూచనలిస్తున్న సీఐ సాయి

మెళియాపుట్టి: ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవడానికి పోలీసుల సహకారం పూర్తిగా ఉంటుందని పాతపట్నం సీఐ నల్లి సాయి అన్నారు. మండలంలోని జాడుపల్లి పంచాయతీ పరిధిలో గల గొల్లబంజీరు గిరిజన గ్రామంలో ఆదివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గిరిజనులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. శాంతిభద్రతలను విఘాతం కలగకుండా ప్రవర్తించాలని సూచించారు. అదే గ్రామంలో సారా తయారీ కేంద్రంపై దాడులు నిర్వహించారు. 50 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ టి.రాజేష్, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.



నరసన్నపేట: అంబేడ్కర్‌కు విగ్రహానికి నివాళులర్పిస్తున్న నరసన్నపేట నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ గజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు



సరుబుజ్జిలి: మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దళిత నేతలు



పోలాకి: ఆస్పత్రి కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళుర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, నాయకులు



సారవకోట: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దళిత సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు

అంబేడ్కర్ ఆదర్శప్రాయుడు



ఆమదాలవలస: ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు సంఘాల నేతలంతా అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ ఎంతగానో పాటుపడ్డారని, ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారా అట్టడుగు వర్గాలకు అన్నిరంగాల్లో అవకాశాలు కల్పించి, సమసమాజ స్థాపనకు కృషి చేశారన్నారు. ఆయన చూపిన మార్గంలో యువత నడవాలని ఆకాంక్షించారు. –సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పొందూరు: అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నాయకులు, జాలీ వాకర్స్ క్లబ్ సభ్యులు



ఆమదాలవలస రూరల్: గాజులకొల్లివలసలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



కొత్తూరు: ఎగువదొండమానుగూడ గిరిజన గ్రామంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



హిరమండలం: పిండ్రువాడలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యువకులు



బూర్జ: పెద్దపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఆర్డ్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు



ఎల్.ఎన్.పేట: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలను వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పాతపట్నం: గిరిజన భవనం ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న గిరిజన నాయకులు

అభివృద్ధికి పట్టం కట్టండి

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన



నరసన్నపేట: నర్సింగపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ఆమదాలవలస: ఊసవానిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



కొత్తూరు: కర్లెమ్మలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఓం శ్రీకృష్ణ



సరుబుజ్జిలి: తెలికిపెంటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న చిరంజీవినాగ్

ఆమదాలవలస: ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని ఊసవానిపేటలో ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, మాజీ వైస్ ఫ్లోర్ లీడర్ ఎ.ఉమామహేశ్వరరావు, పార్టీ నాయకులు సాధు కామేశ్వరరావు, నున్నగాపుల చిన్నారావు, తవుడు, ఎస్.రామారావు, దుంపల శ్యామలరావు, బోర చిన్నంనాయుడు, దుంపల చిరంజీవిరావు పాల్గొన్నారు.

పేదల ఆత్మాభిమానం సీఎం జగన్

పొందూరు: రాష్ట్రంలోని పేద ప్రజలంతా ఆత్మాభిమానంతో, గౌరవంగా జీవించేలా సంక్షేమ పథకాలను నేరుగా వారి ఖాతాల్లోని వేసిన మంచి మనసున్న సీఎంగా జగన్‌మోహన్ రెడ్డి పేరుగాంచారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మలకాం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు, జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, పార్టీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, పొందూరు సర్పంచ్ రేగిడి లక్ష్మి, దువ్వాడ ప్రసాదరావు, కిల్లాన సూర్యారావు, బాడాన సునీల్‌కుమార్, పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బండారు జైప్రతాప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మరో అవకాశం ఇవ్వండి..

నరసన్నపేట: ప్రజలందరికీ మేలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మరోసారి అవకాశం ఇవ్వాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. మండలంలోని కరగాం పంచాయతీ పరిధి నారాయణవలస, నర్సింగపల్లి, పెద్ద కరగాం, కరగాం గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ పంచాయతీలో అనేక సమస్యలు పరిష్కరించామన్నారు. ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. గ్రామాల్లో కొందరు స్వార్థపరుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలిపించాలి..

సరుబుజ్జిలి: రాష్ట్రంలో అన్ని రంగాలను అభివృద్ధి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ ప్రజలను కోరారు. మండలంలోని తెలికిపెంట పంచాయతీలో పార్టీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్, పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి గెలిపించాలి

కొత్తూరు: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి సీఎంను చేయాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమారుడు ఓం శ్రీకృష్ణ కోరారు. కర్లెమ్మ, బడిగాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, ఎద్దు హరిదాసు, ఎద్దు ప్రసాదరావు, గండివలస ఆనందరావు, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి పంకజ్ దాస్, అగతమూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పొందూరు: మలకాంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సీఎం జగన్‌తోనే గిరిజన గ్రామాల అభివృద్ధి..



కొత్తూరు: అడ్డాయిగూడలో గిరిజనులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే గిరిజనుల సమగ్రాభివృద్ధి చెందారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని లబ్బ, దిగువదొండమానుగూడ, ఎగువదొండమానుగూడ, అడ్డాయిగూడ గిరిజన గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పోడు భూములకు పట్టాలు మంజూరు చేయడంతోపాటు రైతు భరోసా పథకాన్ని సీఎం జగన్ కలిపించారన్నారు. గిరిజనుల వద్దకు బియ్యం పంపిణీతోపాటు పింఛన్లు అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఎమ్మెల్యే మంజూరు చేసిన సీసీ రోడ్లుతోపాటు పలు రకాల అభివృద్ధి పనులను పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నందకుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, సర్పంచ్ సవర లోది తదితరులు పాల్గొన్నారు.

దాడులతో సీఎం జగన్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు..



పోలాకి: నల్లబాడ్జి ధరించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ధర్మాన కృష్ణచైతన్య

పోలాకి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఉద్దేశపూర్వకంగానే టీడీపీ మూకలు దాడిచేశాయని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జి ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. రహిమానుపురం, రేగుపాడు, బార్జిపాడు గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని ధర్మాన రామలింగంనాయుడుతో కలిసి నిర్వహించారు. సీఎం జగన్‌పై జరిగిన దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలను ధరించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇలాంటి దాడులతో వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌తోపాటు, పార్టీ కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని తెల్చి చెప్పారు. స్థానిక సర్పంచ్ సనపల సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, మండల పరిషత్ సలహాదారుడు ముద్దాడ బైరాగినాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, వైస్ ఎంపీపీ కలగదండు తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దే ఓటు వేసేందుకు అవకాశం



మాట్లాడుతున్న ఆర్‌ఓ రామ్మోహన్‌రావు

నరసన్నపేట: వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దే ఓటు వేసేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం ఇచ్చిందని, దీనిని అర్హులు వినియోగించుకోవాలని నరసన్నపేట ఆర్‌ఓ రామ్మోహన్‌రావు తెలిపారు. దీనిపై అధికారులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో 1,065 మంది 85 ఏళ్ల దాటిన వృద్ధులు, 3002 మంది దివ్యాంగులు ఉన్నారన్నారు. వారిందరికీ సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు. వారు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేస్తారా.. ఇంటి వద్దే ఓటు హక్కును వినియోగించుకుంటారా అనేది వారి అభిప్రాయాన్ని తీసుకుని అవకాశం కల్పిస్తామన్నారు. ఈ మేరకు ఓటర్ల జాబితాను బీఎల్‌ఓలకు అందించారు. ఈ ప్రక్రియ అంతా సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాలుగు మండలాల తహసీల్దార్లు, సెక్టోరియల్ ఆఫీసర్లు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

హోమ్ ఓటింగ్‌పై అవగాహన

పాతపట్నం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా హోమ్ ఓటింగ్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఆర్వో, డిప్యూటీ కలెక్టర్ ఎం.అప్పారావు అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో హోమ్ ఓటింగ్ విధి, విధానాలపై అధికారులకు, బీఎల్‌ఓలకు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ 85 ఏళ్ల నిండిన వారికి, ఇంటి నుంచి బయటకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోలేనివారికి హోమ్ ఓటింగ్ విధానం అమలు చేస్తున్నామన్నారు. హోమ్ ఓటింగ్ చేసే వారికి ఈ నెల 15, 16 తేదీల్లో ముందుగా తెలియజేసి, వారి నుంచి ఆమోదం తీసుకోవాలని సూచించారు. ఇంటి వద్ద ఓటు వేస్తారా..లేక పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటింగ్ చేస్తారా అనే దానిని స్పష్టంగా సెక్టర్ అధికారి, బీఎల్‌ఓ నమోదు చేయాలని తెలియజేశారు. తొలిసారి ఈ విధానం అమలు అవుతున్న నేపథ్యంలో విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిపించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. తహసీల్దార్ ప్రసాదరావు, ఎలక్షన్ డీటీ వెంకటరమణ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.